తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
20 ఆగస్టు 2025
సంపుటి : 5
సంచిక : 3
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ...

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**అనూహ్యంగా తెలంగాణ వ్యక్తికి అవకాశం**

- హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు
- సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

న్యూఢిల్లీ,
ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

-మిగతా 2 లో




40 అంతస్తుల భవనమంత పొడవైన

## రాకెట్ నిర్మిస్తున్నాం


- వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

న్యూఢిల్లీ,
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు.ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు

-మిగతా 2 లో

తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా

## ఎన్నుకుందాం



**పార్టీలకతీతంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం**

రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం

తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్,
పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు-

-మిగతా 2 లో



చైనా విదేశాంగ మంత్రితో

## ప్రధాని భేటీ..

- సరిహద్దులో శాంతి స్థాపన లక్ష్యంగా చర్చలు..!

న్యూఢిల్లీ,
షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశాల్లో పాల్గొనాలంటూ చైనా నుంచి పిలుపు అందుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశ ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. మంగళవారం ఢిల్లీలో మోడీ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యూ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనీస్ మినిస్టర్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ప్రధాని చర్చించారు. అంతేకాదు ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా చర్యలు తీసుకోవాలనే అంశాన్ని కూడా మోడీ, వాంగ్ యూల మధ్య ప్రస్తావనకు వచ్చింది.'చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూను

-మిగతా 2 లో



## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

- ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్,
విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం

-మిగతా 2 లో

విద్యా ఉద్యోగాల్లోనే

## రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- వికారాబాద్ పర్యటనలో బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు



వికారాబాద్,
కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని..

-మిగతా 2 లో

బెట్టింగ్ యాప్‌లకు

## ముకుతాడు

**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం**

- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ,
ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు-

-మిగతా 2 లో



## పెట్రోల్,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి
- జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,
ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది.

-మిగతా 2 లో

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

- రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
- బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
- పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్

-మిగతా 2 లో

## చైనా విదేశాంగ మంత్రితో ప్రధాని భేటీ..

(మొదటి తరువాయి)

కలవడం చాలా సంతోషంగా ఉంది. నిరుడు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కజాన్‌లో భేటీ అయినప్పటి నుంచి భారత్, చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇరుదేశాలు తమతమ ప్రయోజనాలు, సున్నితమైన విషయాలను పరస్పరం గౌరవించుకుంటూ సాగుతున్నాయి.స్కో సమావేశం సమయంలో తియాంజిన్‌లో జరుగబోయే తదుపరి మా భేటీకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాను. భారత్, చైనాల మధ్య ద్రుఢమైన, నిర్మాణాత్మకమైన బంధాలు ఆసియాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతి, సంతోషాల స్థాపనలో కీలకమవుతాయి’ అని మోడీ పేర్కొన్నారు. ప్రధానితో భేటీకి ముందు చైనా మంత్రి వాంగ్ భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, విదేశాంగ మంత్రి జై శంకర్‌తో సమావేశం అయ్యారు.

### 40 అంతస్తుల భవనమంత పొడవైన

## రాకెట్ నిర్మిస్తున్నాం

(మొదటి తరువాయి)

40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

(మొదటి తరువాయి)

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

(మొదటి తరువాయి)

కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్దతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

(మొదటి తరువాయి)

రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు.

# ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

(మొదటి తరువాయి)

2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు– ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు– ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

(మొదటి తరువాయి)

చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ– పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు.

జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

(మొదటి తరువాయి)

కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు– కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు– లైట్ తీసుకుంటు–న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు– తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా– బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ– మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా–బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్–భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టనున్నారు. కోట–బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ– ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్–భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక–ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## పెట్రోల్ ,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

(మొదటి తరువాయి)

ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జిఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు– కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో ‘జుమ్లా‘ తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు– మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూఠీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు– సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి





-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ
-లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను ఫైనల్ చేయాలి
-ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
-ఇందిరా మహిళా డైయిరీపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 19(తరంగాలు) ఖమ్మం:**
పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని,పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,పాడి పశువుల కొనుగోలు,రవాణా,భీమా సౌకర్యం కల్పన,తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి,పలు సూచనలు చేశారు.పాడి పశువుల పంపిణీతో పాటు అవసరం,అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని,పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చా. తప్పకుండా పాటించాలని,రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటాయింపు,జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు.పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు.ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు.రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని,వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు.ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున,అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని,ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని,కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,ఎస్సీ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,ఎంపీడీవోలు,బ్యాంకు అధికారులు,వివిధ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సీపీయస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి ఆగస్టు 19 (తరంగాలు):**
సెప్టెంబర్ 1, 2024 తర్వాత అమలు చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని సెప్టెంబర్ 1 వ తారీఖున హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద పి ఆర్ టి యు టి ఎస్ సంఘ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను జఫర్గడ్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు కే సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి యు రామారావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి పద్మ, మండల శాఖ, జిల్లా శాఖ, రాష్ట్ర శాఖ బాధ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగి ప్రాథమిక హక్కు అని 1982 లో సుప్రీంకోర్టు తెలిపినది అని తెలియజేసినారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాలో ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా పాల్గొని మహా ధర్నా కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి సదానందం, శ్రావణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు సుధాకర్, వెంకటేశ్వర రెడ్డి, జిల్లా బాధ్యులు సోమయ్య మండల శాఖ కార్యదర్శిలు శివరాణి, భాస్కర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ప్రవీణ్ ఉపేందర్ కి సన్మానం



**పాలేరు ఆర్సీ,19అగస్టు(తరంగాలు)**
ప్రపంచ ఫోటోగ్రఫీ 186 దినోత్సవ సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ,బీరోలు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎల్.ప్రవీణ్ కుమార్ ఆర్.ఉపేందర్ కి మంగళవారం ఖమ్మం నగరంలోని భక్త రామరాజు కళాక్షేత్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ మేయర్ పూనుకోలు నీరజ,26వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వేముల నరసింహారావు, రాష్ట్ర ఎల్.ఈ.డి అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగుంట్ల అశోక్, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు వేములూరు నాగరాజు దేవర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ప్రధాన కార్యదర్శి పెన్నం కనకారావు, కోశాధికారి నీరుడు తిరుపతిరావు, తిరుమలాయపాలెం మాజీ మండల అధ్యక్షులు రామనబొన నాగరాజు, బోడపాట్ల సతీష్ ,ఆర్ట్ ఫోటోగ్రాఫర్ మొయినుద్దీన్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాపు ,శంకర్, ఫోటోగ్రాఫర్స్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అంతర్గత రోడ్లు
# మురికి కాలువలు,పారిశుద్ధ్యం







-పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సాధించాలి
-యుద్ధ ప్రాతిపదికన అంతర్గత రోడ్లు బాగు చేయాలి
-సిపిఎం పార్టీ టౌన్ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 19,(తరంగాలు ):**
మండల కేంద్రంలోని పలు వీధులు అస్తవ్యస్తంగా అంతర్గత రోడ్లు మురికి కాలువలు పారిశుధ్యం ఘోరంగా ఉందని పాల్గొన్నవారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య , సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఒకటో వార్డు, రెండు, మూడు, ఐదు, ఏడు, వార్డులలో సిపిఎం పార్టీ జఫర్ గడ్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో పలు వార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పలు కాలనీలో అంతర్గత రోడ్లు గుంతలమయంతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి అని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం, గుంటలలో నీరు నుండి అస్తవ్యస్తంగా కనబడుతున్నాయని అన్నారు.



గ్రామపంచాయతీ వారు వెంటనే అంతర్గత రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంతర్గత రోడ్లు , బురదమయంగా ఏర్పడి నడవలేని స్థితిలో ఉన్నాయి. వెంటనే అధికారులు గ్రామపంచాయతీ అధికారులు కలగజేసుకొని అంతర్గత రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వాడకు సిసి రోడ్లు, కాలువలను నిర్మించాలని అన్నారు. వర్షాలతో గుంతలుగా ఏర్పడిన, రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో గుంతలు ఏర్పడి కుంటల మాదిరిగా అవతరించాయన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యం వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులొచ్చే, ఆస్కారం ఉంది కనుక వెంటనే పంచాయతీ కార్మికులు, ప్రత్యేక దృష్టి సాధించి శుభ్రం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్ల తీగల శ్రీను, జఫర్గడ్ టౌన్ కార్యదర్శి సాకి నరసింగం, పార్టీ సభ్యులు ఎల్మకంటి సుధాకర్, బాబు ,సముద్రాల దుర్గయ్య, కాట బిక్షపతి, బి అనిల్, సముద్రాల రాజు, వీరితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ



**గణపురం ఆగస్టు 19,తరంగాలు:**
ఫోటోగ్రఫీ పితామహుడు ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు యండి షేక్ మదర్ గౌరవ అధ్యక్షులు మోరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ సహాయ కార్యదర్శి లావుడ్య వినోద్ కుమార్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవం






**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 19, (తరంగాలు) :**
పీఎం శ్రీ పథకం కింద అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవం తెలంగాణ గురుకుల పాఠశాల, జఫర్గఢ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎన్. వరలక్ష్మి నేతృత్వం వహించగా, పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు 3డి ప్రింటింగ్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, కోడింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించబడనుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఈ ల్యాబ్, ఆవిష్కరణ, సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించేందుకు గొప్ప వేదికగా నిలవనుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. వరలక్ష్మి మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం ద్వారా మా పాఠశాలకు వచ్చిన ఈ అటల్ ల్యాబ్, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది. వారు ప్రపంచ స్థాయి ఆవిష్కర్తలుగా ఎదగగలుగుతారు అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో విద్యార్థులు రూపొందించిన ఆటోమేటిక్ లైటింగ్ సిస్టమ్, స్మార్ట్ డస్ట్‌బిన్, సోలార్ పవర్ మోడల్స్ వంటి వినూత్న ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కరణ నైపుణ్యం, బృందపనితనం పెంపొందింపు, ప్రతి వారం ప్రత్యేక శిక్షణ తరగతులు,స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యంతో ప్రాజెక్ట్ మార్గదర్శకత్వం, ఇంటర్న్‌షిప్ అవకాశాలు పాఠశాల విషన్ 2030లో భాగంగా ఇన్నోవేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతారు అని ప్రిన్సిపాల్ అన్నారు.

# ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు




**ఖిలా వరంగల్,ఆగస్టు 19, (తరంగాలు):** అటవీ,పర్యావరణం మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా మంగళవారం శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్ ల ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి జీబుల అడ్డ జంక్షన్ వద్ద కేక్ కట్టింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ హాజరై కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డీజే శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తాం

**తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు19(తరంగాలు) ఖమ్మం: తల్లాడ:** డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు.రానున్న గణేశ్ ఉత్సావాలను దృషిలో పట్టుకొని మంగళవారం తల్లాడ మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో తల్లాడా పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటుచేసి ఎస్సై వెంకటకృష్ణ వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు.శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు.డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై,ముఖ్యంగా వృద్ధులు,పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని,అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని,కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. పాటించని వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.


# సిపిఐ సీనియర్ నాయకులు గుండు సోమన్న కు ఘన నివాళి



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 19, తరంగాలు:** కేసముద్రం సిపిఐ సీనియర్ నాయకులు,అమరజీవి ధరన్న అనుచరుడు గుండు సోమన్న అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు.కేసముద్రంలో సోమన్న పార్థివ దేహానికి ఎర్ర జెండా కప్పి,పూల మాల వేసి నివాళి అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి.అనతరం వారు మాట్లాడుతూ అమరజీవి ధరన్న అనుచరులలో ఒకరు గుండు సోమన్న ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరం మని,వారు పార్టీకి చేసిన సేవలు మరవలేనిదని,స్థానిక భూస్వాములకు వెతిరేకంగా అనడు అమరజీవి ధరన్న నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి,వెట్టిచాకిరి విముక్తి కై అలుపెరుగని పోరాటాలు నిర్వహిచడం తో పాటు సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప నాయకుడు సోమన్న అని అయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. గుండు సోమన్న అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరంవారిఅంతిమయాత్రలోపాల్గొనడం జరిగింది.అంతిమయాత్రలో పాల్గొన్న సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్, కాసు సాయి చరణ్, కముటం ఉపేందర్, నల్ల మాస వీరస్వామి, పూజారి రవి, మడత నారాయణ, గుండెల కొమురయ్య, కొమ్ము నారాయణ, అందె గురవయ్య, జూకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరా ల ద్వారా పర్యవేక్షణ





**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా**
**-ఆకేరు,మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు18(తరంగాలు) ఖమ్మం :** గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు,మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని,సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఇకపై వరదల గురించి,ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద,మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి,24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్,కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి,24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ,ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి,అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు.ఇప్పటికే మున్నేరు,ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం,వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు,లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.నిరంతరం ఆకేరు,మున్నేరు ప్రవాహం,నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ,ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని,అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు,ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాటీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ ఎన్నిక

**కన్వీనర్ గా పెండ్యాల రంజిత్**
**కో కన్వీనర్లు గా మార్క మురళి, రాజేందర్**









**భూపాలపల్లి ఆగస్టు 19 తరంగాలు:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషం (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్-భూపాలపల్లి జిల్లా అడ్ హక్ కమిటీని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మంగళవారం ప్రకటించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ తదితరుల సమక్షంలో అడ్ హక్ కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభల నిర్వహణ అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా పెండ్యాల రంజిత్(వీ6), కో- కన్వీనర్లుగా బొల్లా రాజేందర్ (ప్రజాజ్యోతి), మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవెనింగ్), దేంచనాల తిరుపతి,సభ్యులుగా సల్వాల తిరుపతి, మేశినేని పూర్ణచందర్ రావు, బత్తుల మహేష్,దేవేందర్ చారి తదితరులు ఎన్నికయ్యారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరిగే వరకు ఈ అడ్ హక్ కమిటీ కొనసాగుతుందని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్,జాతీయ కౌన్సిల్ సభ్యులు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,భూపాల పల్లి జిల్లా ఇన్చార్జి పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ ల ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడే లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి ట్రేడ్ యూనియన్ అని, ఈ సంఘం ఏ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఫెడరేషన్ అనేది జర్నలిస్టుల పక్షాన పోరాడే ఇండిపెండెంట్ సంఘం అని,కొంతమంది కావాలని ఈ సంఘం తమ పత్రిక సంఘం అని.. పార్టీ సంఘం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నట్టు తెలుస్తుందని,ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఎప్పటికీ ఇండిపెండెంట్ గానే కొనసాగుతుందని, ప్రభుత్వాలకు, పార్టీలకు అనుబంధంగా పనిచేయదని ఈ సందర్భంగా తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఫెడరేషన్ పాత సభ్యులతో పాటు కొత్తగా చేరేందుకు ముందుకువచ్చే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను సంఘంలో చేర్చుకుని సభ్యత్వం ఇవ్వాలని కోరారు.

# యూరియా పై యుద్ధభేరి

**-ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**-పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**







**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు19 (తరంగాలు) ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండి మా రైతుల ఇబ్బందులు తీర్చండి అంటూ నినాదాలతో హోరెత్తించారు.కాంగ్రెస్ అగ్ర నాయకురాలు,ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై వీరి నిరసనకు మద్దతు తెలిపారు.కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు..ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈసీ తీరుపై కూడా ఓటర్ల జాబితాలో అవకతవకలు,ఓట్ల చోరీ అంశాలను ప్రస్తావిస్తూ పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు.గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని,ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై మద్దతు ప్రకటించారు.అండగా ఉంటామన్నారు.రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు.కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# రైతులు యూరియా పై అధైర్య పడవద్దు





**-కృత్రిమ యూరియా కొరతను సృష్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**
**-అదనపు కలెక్టర్ అనిల్ కుమార్**

**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 19, తరంగాలు:** పిఏసిఎస్ కేసముద్రం సొసైటీకి కేసముద్రం పాయింట్ కు 222 యూరియా బస్తాలు,కల్వల పాయింట్ కు 222 బస్తాలు, మరియు పిఏసిఎస్ ధనసరి సొసైటీకి ఉప్పరపల్లి పాయింట్ కు 222 బస్తాలు, పెనుగొండ పాయింట్ కు 222 బస్తాలు వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ,ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని రైతులకు పట్టాదార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కే.అనిల్ కుమార్,కేసముద్రం సొసైటీ మరియు ఉప్పరపల్లి సొసైటీ మరియు, కల్వల సొసైటీలను, మరియు కేసముద్రం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు మరియు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న,డిటి కేసముద్రం ఎర్రయ్యలతో కలిసి పంపిణీ జరిగిన విధానము మరియు, గోదాము బ్యాలెన్స్ స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పి ఓ ఎస్ మిషన్ బాలన్స్ లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో కావలసిన యూరియా ను విడతల వారీగా తెప్పించి రైతులకు సరఫరా చేస్తామని,రైతులుఎవరుఅధైర్యపడవద్దని,ఎరువుల డీలర్లు ఎవరైనా,యూరియా ను అధిక ధరలకు విక్రాయించిన, ఉండి ఇవ్వక పోయిన, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా నానో యూరియాను అలవాటు చేసుకోవాలని వారుసూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య,కేసముద్రం స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్,ఎస్సై కర్ణాకర్,ఆ క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు,పిఏసిఎస్ సీఈఓ లు,పోలీస్ శాఖ సిబ్బంది,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సందర్శించిన డి ఎం హెచ్ ఓ డా. బి. రవి రాథోడ్



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.19, తరంగాలు:** మంగళవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా బి. రవి రాథోడ్ గూడూరు మండలం భూపతిపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించారు. ఈ సందర్బంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు, అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలుతీరునుపరిశీలించారు. ముఖ్యంగా, తల్లీ–శిశు ఆరోగ్య సేవలు,టీకాలకార్యక్రమం,మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రమణ వ్యాధుల తనిఖీ, అలాగే నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు.అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యపథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది కృషిని అభినందిస్తూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలుఅందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.రికార్డుల నిర్వహణసక్రమంగానిర్వహించాలని, కాలానుగుణ వ్యాధులు సంక్రమించే సమయం కాబట్టి సిబ్బంది అందరూ అందుబాటులో వుండాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబడవని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రావాల్సిన యూరియాను వెంటనే సప్లై చేయాలి

**-రాష్ట్ర రైతాంగంపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతుంది**
**-తెలంగాణకు రావాల్సిన యూరియాను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లింపు**
**-డిసిసి ఉపాధ్యక్షులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి ధ్వజం**



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.19, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ రైతులు పండించిన సన్నధాన్యాన్ని 500 రూపాయలు బోనస్,మద్దతు ధరలతో కొనుగోలు చేసి మరలా వాటిని బియ్యంగా మార్చి డీలర్ల ద్వారా సన్నబియాన్ని ప్రజలకు ఇస్తుందన్నారు.ఎస్సీ,బీసీ మైనార్టీ గురుకులాలకు సన్న బియ్యం అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే బృహత్తర కార్యక్రమాలు చేపడుతూ, రైతు భరోసా నిధులను రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజులలో 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన ఘన చరిత్ర కలిగినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత మూడు రోజుల నుండి ఈ నియోజకవర్గంలో యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందుతూ,కొన్ని పక్షాలు ధర్నాలు చేయడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దీనికి కారణమైన కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్లో 9.80 లక్షల టన్నుల యూరియాను సరఫరా ఏప్రిల్ ,మే ,జూన్, జూలై ,ఆగస్టు నెలల వారి కోట పంపిణీ చేయకుండా దానిలో కోత విధించిందన్నారు.ఈ రాష్ట్రంలో రైతాంగం కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నదని కక్ష సాధింపు చర్యలో భాగంగానే సరఫరా చేయకుండా కేవలం 5.32 లక్షల టన్నులను మాత్రమే యూరియా సరఫరా చేశారని తెలిపారు.దీనివల్ల కాంగ్రెస్ పార్టీపై రైతులకు చెడు అభిప్రాయం రావాలనే దురుద్దేశం వారి లక్ష్యమాని,కానీ మహబూబాబాధ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ యూరియా కొరత గురించి ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గిరిజన ప్రాంతం కాబట్టి ఎక్కువ కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ పార్లమెంటు లో తెలంగాణలలో యూరియా కొరత గురించి మిగతా కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో కలిసి ధర్నా చేయడం జరిగిందన్నారు.వెంటనే తెలంగాణకు రావలసిన యూరియా కేటాయింపులు కేటాయించి సరఫరా చేయవలసిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాయడమే కాకుండా ప్రత్యక్షంగా మంత్రులను కలిసి యూరియా కేటాయించవలసిందిగా కోరినా కూడా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం వివక్ష చాటిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారంగా యూరియాను సరఫరా చేయవలసిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ బానోత్ బద్రు నాయక్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం. శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, యార సాగర్, లాకావత్ బాలు, కాసు సతీష్ పాల్గొన్నారు.

## వరంగల్ లో ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



**ఖిలా వరంగల్, ఆగస్టు 19 ( తరంగాలు):** రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్బంగా మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్,37వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మరియు మెగాస్టార్ చిరంజీవి ఫాన్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, పీసీసీ డెలిగేట్ నల్లగొండ రమేష్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న, మెగాస్టార్ చిరంజీవి ఫాన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెడదా వీరన్న, డివిజన్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ్య లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యూత్, మెగాస్టార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

**సిఐటియు వసపంగు వీరన్న ..**




**పాలేరు ఆర్సీ,19ఆగస్టు (తరంగాలు** ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి .ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధర గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా, మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని, ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలుపరచటంలో కుచ్చుటోపి పెడుతుందని, ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు . ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. మరియు సెప్టెంబర్ 1 వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు .. రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం కేటాయించాలని ,ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ,మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి ,తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర ,కూరపాటి లత ,తిమ్మిడి సైదమ్మ ,ఏ అరుణ, దోమల సత్యవతి, లక్ష్మి, అరుణ ,బి లీల, పూలమ్మ, స్వాతి ,పుష్పలత, ఉమా ,లావణ్య ,సుకన్య, సుజాత, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.....

## బ్రెయిన్ స్ట్రోక్ తో ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ మృతి



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 19, తరంగాలు:** కేసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న పన్నాటి సత్య ప్రకాష్(59) బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. సత్య ప్రకాష్ కు ఈ నెల 8న బ్రెయిన్ స్ట్రోక్ రాగా, ఆయనను హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించినట్లు ఎంపీడీవో కార్యాలయ అధికారులు తెలిపారు.




# ఊచకోత.. 52 మందిని నరికి చంపిన తిరుగుబాటుదారులు



**కాంగో ప్రతినిధి, ఆగస్టు. 19,తరంగాలు:**
మధ్య ఆఫ్రికా దేశమైన కాంగో లో దారుణం చోటు చేసుకుంది. తిరుగుబాటుదారులు నరమేధం సృష్టించారు. నిద్రలో ఉన్న సివిలియన్లను లేపి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికిచంపారు. ఈ ఊచకోతలో 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) ఈ ఊచకోతకు పాల్పడినట్లు పేర్కొంది. సైన్యం చేతిలో ఎదురైన పరాభవానికి ప్రతీకారంగానే ఈ దారుణానికి ఒడిగట్టినట్టు స్థానిక అధికారులు పేర్కొన్నారు.ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య తూర్పు కాంగోలోని బెనీ , లుబెరో ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 'నిద్రపోతున్న నివాసితులను లేపి ఓ చోటకు చేర్చారు. వారందరినీ తాళ్లతో కట్టేసి వేట కొడవళ్లు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారు. ఈ ఊచకోతలో మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది పౌరులు మరణించారు. బాధితుల్లో పిల్లలు, మహిళలు ఉన్నారు. కొందరిని ఇళ్లలోనే గొంతుకోసి హతమార్చారు. అనేక ఇళ్లకు నిప్పు పెట్టారు' అని లుబెరోలోని బాపెరే సెక్టార్ అధిపతి మెకైర్ సివికునులా తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుందని స్థానిక మీడియా పేర్కొంది. కాగా, జులై చివరిలో తూర్పు కాంగోలోని ఓ క్యాథలిక్ చర్చిపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు.

# అది ఫేక్ యాప్.. బీ కేర్‌ఫుల్..

## -బలగాలకు సీఆర్పీఎఫ్ అలర్ట్




**న్యూఢిల్లీ - ప్రతినిధి, ఆగస్టు. 19,తరంగాలు:**
ఒక ఫేక్ యాప్ విషయంలో 'సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అప్రమత్తమైంది. సీఆర్పీఎఫ్‌కు చెందిన ప్రామాణిక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకదాన్ని అనుకరించేలా ఆ యాప్ ఉందని తెలిపింది. సిబ్బంది వ్యక్తిగత, సంస్థాగత వివరాలను తస్కరించేలా ఆ యాప్ ఉందని, అది భద్రతాపరంగా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మొత్తం 3.25 లక్షల మంది సిబ్బందికి సీఆర్పీఎఫ్ సూచించింది.'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట ఓ యాప్‌పై వాట్సాప్, యూట్యూబ్ సహా ఆయా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలలో ప్రచారం జరుగుతోందని సీఆర్పీఎఫ్ ఐటీ విభాగం అడ్వైజరీ జారీ చేసింది. ఆ అప్లికేషన్‌ను తాము రూపొందించలేదని, వినియోగానికి కూడా సిఫార్సు చేయలేదని ఓ అధికారి తెలిపారు. ఆన్‌లైన్ ప్లే స్టోర్‌ల నుంచి దాన్ని తొలగించాలని ప్రభుత్వ సైబర్ భద్రతాసంస్థలను కోరినట్లు ఆయన వెల్లడించారు.సీఆర్పీఎఫ్ సంభవ్' పేరిట అసలైన యాప్ వినియోగంలో ఉంది. బలగాలు, ఇతర సిబ్బంది తమ వేతనాలు, సెలవులు, బదిలీలకు అర్హత వంటి వ్యక్తిగత, అడ్మినిస్ట్రేటివ్ వివరాలను పరిశీలించేందుకు దాన్ని ఉపయోగిస్తారు. అయితే 'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట చక్కర్లు కొడుతున్న నకిలీ యాప్.. సిబ్బందికి ఉపయుక్తంగా ఉంటుందని చెబుతూ వారి వివరాలు అడుగుతోందని సీఆర్పీఎఫ్ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# ముంబైలో భారీ వర్షం..

## ఆలస్యంగా నడుస్తున్న 250 విమానాలు..

## పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు



**ముంబయి, ప్రతినిధి, ఆగస్టు. 19,తరంగాలు:**
దేశ ఆర్థిక రాజధాని ముంబై లో మంగళవారం కూడా భారీ వర్షం కొనసాగింది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు.ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫర్టిలైజర్ షాప్,పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ





## అధికారులకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరిక



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 19,తరంగాలు:**
డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధనలుఅందించాలన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు,పిల్లల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించద్దని, అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్ ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలుకచ్చితంగాఉండాలన్నారు,స్వయంగా రిజిస్టర్ లను పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసిన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయాలన్నా, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు,వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవాలన్నారు, వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్.. తగ్గిన పసిడి ధరలు..!

బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. విదేశీ మార్కెట్లలో బలమైన ట్రెండ్ మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 తగ్గి తులానికి రూ.1,00,420కి చేరుకుంది. 22 క్యారెట్స్ ధర రూ.450 తగ్గి రూ.1,00,050కి పతనమైంది. అలాగే, వెండి ధర సైతం దిగివచ్చింది. రూ.1000 తగ్గి కిలో ధర.. రూ.1,14,000కి చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య వైట్ హౌస్‌లో జరిగిన శాంతి చర్చలు ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే ఆశను రేకెత్తించాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. సమావేశంలో యూరోపియన్, నాటో నాయకులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం జీఎస్టీ నిబంధనల్లో మార్పుల కారణంగా డాలర్, రూపాయి



బలహీనపడడం దేశీయ బంగారం ధరలపై ప్రభావం చూపుతోందని మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ అండ్ కరెన్సీల అధిపతి ప్రవీణ్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో న్యూయార్క్‌లో స్పాట్ బంగారం 0.15 శాతం పెరిగి ఔన్స్‌కు 3,337.92 డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో స్పాట్ వెండి 0.19 శాతం పెరిగి ఔన్స్‌కు 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. జాక్సన్ హోల్‌లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగం, ఫెడ్ ఇటీవలి సమావేశం వివరాలపై పెట్టుబడిదారులు దృష్టి సారించడంతో బంగారం ధరలు ఔన్స్‌కు 3,380 కంటే తక్కువగా పడిపోయాయని ఫెడ్ ఛైర్మన్ ఆగ్‌మాంట్ పరిశోధనా అధిపతి రెనిషా చైనాని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.92,350 వద్ద ట్రేడవుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.26లక్షలు పలుకుతున్నది.

# భారతీయుల కోసం ఓపెన్‌ఏఐ చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్..

### రూ. 399కే 'చాట్‌జీపీటీ గో'



భారతీయ వినియోగదారులకు ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐ గుడ్ న్యూస్ చెప్పింది. 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌నుమంగళవారం ప్రకటించింది. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ ద్వారా భారతీయ వినియోగదారులు అధిక వినియోగ పరిమితులు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్స్, ఎక్స్‌టెండెడ్ మెమరీ వంటి ప్రీమియం ఫీచర్లను తక్కువ ధరకే పొందవచ్చు.ఉచిత ప్లాన్‌తో పోలిస్తే 'చాట్ జీపీటీ గో'లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్‌లోడ్‌లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. అంతేకాదు, మెమొరీ కూడా ఉచిత ప్లాన్‌తో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు డిమాండ్ దృష్ట్యా.. చాట్‌జీపీటీ గో పేరుతో కొత్త సేవల్ని తీసుకొచ్చినట్లు సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతో పాటూ.. ఈ సబ్‌స్క్రిప్షన్‌కి యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని సంస్థ తెలిపింది.కాగా, భారత్‌లో ఇప్పటికే పలు ప్లాన్‌లు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. పవర్ యూజర్ల కోసం ఉద్దేశించిన 'చాట్‌జీపీటీ ప్లస్' ప్లాన్ ధర నెలకు రూ. 1,999గా ఉంది. ఇక నిపుణులు, ఎంటర్‌ప్రైజ్‌ల కోసం 'చాట్‌జీపీటీ ప్రో' ప్లాన్‌ను నెలకు రూ. 19,900 రుసుముతో అందిస్తోంది. వాటికి అదనంగా ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అందుబాటులో ఉండనుంది.

# యాపిల్ కళ్లు చెదిరే డీల్.. బెంగళూరు కార్యాలయానికి రూ.1,000 కోట్లు అద్దె..!

భారత్‌లో ఐఫోన్ల తయారీని భారీగా పెంచడంపై దృష్టి సారించిన దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ సంస్థ.. తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. దేశీయంగా ఐఫోన్ ఉత్పత్తిని పెంచనున్నట్లు ఇప్పటికే యాపిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా బెంగళూరులో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది.డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్



సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# కెప్టెన్‌గా సూర్య, వైస్ కెప్టెన్‌గా గిల్.. ఆసియా కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

ముంబై

ఆసియాకప్ లో ఆడే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఆ టోర్నీకి శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఇవాళ ముంబైలో సమావేశం అయిన బీసీసీఐ సెలెక్టర్ల బృందం భారత జట్టును ప్రకటించింది. మొత్తం 15 మంది ప్లేయర్ల బృందాన్ని వెల్లడించారు. అయ్యర్, జైస్వాల్‌కు చోటు దక్కలేదు.స్టాండ్ బై ప్లేయర్ల జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేదు. ఈ టోర్నీ కోసం అయిదుగురు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించారు. ప్రసిద్ధ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్.. రిజర్వ్ లిస్టులో ఉన్నారు. అయితే ఆ జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేకపోవడం గమనార్హం. సెప్టెంబర్ పదో తేదీన యూఏఈతో ఇండియా ఫస్ట్



మ్యాచ్ ఆడనున్నది. దుబాయ్ వేదికగానే సెప్టెంబర్ 14వ తేదీన పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ జరగనున్నది. ఇక 19వ తేదీన ఒమన్‌తో చివరి రౌండ్ మ్యాచ్ ఆడనున్నది.


**భారత జట్టు..**

సూర్యకుమార్ యాదవ్, గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, బుమ్రా, హర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు..

### చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రెస్పాన్స్ ఇదే..!

సెప్టెంబర్‌లో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును బీసీసీఐ గురువారం ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు ఈ టోర్నమెంట్‌లో ఆడనున్నది. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆసియా కప్ వచ్చే నెల 9 నుంచి మొదలుకానుండగా.. టీమిండియా తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆడుతుంది. అయితే, సీనియర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు బీసీసీఐ మళ్లీ చోటు కల్పించకుండా మొండి చేయి చూపింది. టీ20 జట్టులో తప్పనిసరిగా అయ్యర్‌కు చోటు దక్కుతుందని అంతా భావించారు. బీసీసీఐ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐపీఎల్‌లో శ్రేయాస్ బ్యాట్‌తో ఆకట్టుకున్నాడు. కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించాడు.టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్



అగార్కర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో జట్టును ప్రకటించారు. అయితే, అయ్యర్‌కు ఎందుకు చోటు కల్పించలేదన్న ప్రశ్నించగా.. అగార్కర్ మాట్లాడుతూ యశస్వీ జైస్వాల్ విషయంలో ఇది దురదృష్టకమని వ్యాఖ్యానించాడు. అయ్యర్ విషయంలో ఇదే పరిస్థితి అని చెప్పారు. అయ్యర్‌కు చోటు కోసం జట్టులో నుంచి ఎవరిని తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదని చెప్పుకొచ్చాడు. అయ్యర్, జైస్వాల్ జట్టులో తప్పనిసరి పరిస్థితుల్లో చోటు కోల్పోవాల్సి వచ్చిందన్నాడు. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడడం దురదృష్టకరమని.. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరడంతో పాటు జట్టుకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తుందన్నాడు. తమకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేసుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చాడు. ఇంకా జట్టులోకి ఎక్కువ మందిని తీసుకునే అవకాశం ఉంటే.. జట్టులో చేర్చుకునే వాళ్లమని స్పష్టం చేశారు. భారత జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి సూర్యకుమార్ మాట్లాడుతూ.. టీ20 ప్రపంచ కప్ తర్వాత.. బుమ్రా టెస్ట్ క్యాలెండర్‌లో బిజీగా ఉన్నాడని.. ఇప్పుడు అతనికి సమయం ఉందని.. దాంతో జట్టులోకి తిరిగి వస్తున్నాడని పేర్కొన్నారు. బుమ్రా టీ20 జట్టులో చేరడం సంతోషంగా ఉందని అగార్కర్ తెలిపాడు. బుమ్రా ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తాము కోరుకుంటున్నామని.. కానీ, గాయాలు అతన్ని చాలా ఇబ్బందిపెట్టాయని.. ఫిజియో పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఎక్కువ సమయంలో అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నట్లు అగార్కర్ వివరించారు.

## స్పోర్ట్స్

# తెలుగమ్మాయికి వరల్డ్ కప్ ఛాన్స్..

### మంధానకు జోడీగా ప్రతీకా..!



ఏడాది తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసి అదరగొట్టిన షఫాలీ వర్మ కు మహిళల వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణి తొలిసారి ప్రపంచ కప్ బెర్తు దక్కించుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలకు మరో నలభై రోజులు ఉంది. టోర్నీ సన్నద్ధతను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.సొంతగడ్డపై జరుగుబోయే వరల్డ్ కప్‌లో టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది భారత జట్టు. అందుకు తగ్గట్టుగా జట్టు కూర్పు ఉండాలని పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. కాబట్టి.. కొన్నిరోజులుగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న వాళ్లనే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఒక్క మ్యాచ్‌లో మెరిసి.. తాజాగా ఇండియా ఏ తరఫున విఫలైమన షఫాలీకి సెలెక్టర్లు షాకిచ్చారు.

ఓపెనర్‌గా ఆమెను టీ20లకే పరిమితం చేస్తూ యువకెరటం ప్రతీకా రావల్‌కు తీసుకున్నారు. ఈమధ్యే మంధానకు జోడీగా దంచేసిన ప్రతీకా.. వరల్డ్ కప్‌లోనూ ఇన్నింగ్స్ ఆరంభించనుంది. వికెట్ కీపర్లుగా రీచా ఘోష్, యస్తికా భాటియాలు చోటు దక్కించుకోగా ఆల్‌రౌండర్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్‌లు ఎంపికయ్యారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్, శ్రీచరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డిలు ఉన్నారు. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ షురూ కానుంది.

**వరల్డ్ కప్ స్క్వాడ్ :** హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.

**స్టాండ్ బై :** తేజల్ హస్నబిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రీ, మిన్ను మణి, సయాలీ సథ్ఘారే.




# హారర్ చిత్రంతో రాబోతున్న రష్మిక..

## ఉత్కంఠ రేపుతున్న 'థామా' టీజర్

'స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా' . ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.



# నంబర్ గేమ్ కొత్త సమస్య..

## కమల్ హాసన్ థగ్‌లైఫ్ ఫెయిల్యూర్‌పై శృతిహాసన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది శృతిహాసన్. కూలీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు,కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ భామ కూలీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన తండ్రి కమల్ హాసన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి.మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ లీడ్ రోల్‌లో నటించిన థగ్‌లైఫ్ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్వ్యూలో థగ్‌లైఫ్ ఫెయిల్యూర్ మీ తండ్రిపై ప్రభావం చూపుతుందా.? అని అడిగిన ప్రశ్నకు శృతిహాసన్ తనదైన శైలిలో స్పందించింది. పదేళ్ల క్రితం నంబర్స్ (అంకెలు) కు సంబంధించిన చర్చ జరుగలేదు. తన సొంత డబ్బంతా సినిమాకే ఖర్చు పెట్టే మనస్తత్వం నుండి నాన్నగారు వచ్చారు. జనాలు అంచనాలు వేసే నంబర్ గేమ్స్ ఆయనను ప్రభావితం చేయవంది శృతిహాసన్. అంతేకాదు ఇది (నంబర్ గేమ్) నవతరం ధనవంతుల సమస్య అని నేను అనుకుంటున్నానని చెప్పుకొచ్చింది.కమల్ హాసన్ స్వభావం మీ మీద పడిందా అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అవును ఆయన స్వభావం (నీడ) నాపై ఎప్పుడూ ఉంటుంది. కానీ దానిని ఎదుర్కొంటానా..? లేదా అది అక్కడే ఉందని తెలుసుకుని నా డైరెక్షన్‌లో నేను నడుస్తున్నానా..? అనేది తెలియాలి. అప్పా (నాన్న) నాలోని వెలుగును కప్పి ఉంచే నీడగా కంటే.. నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడిలా ఉంటారంది శృతిహాసన్. మొత్తానికి శృతిహాసన్ తన తండ్రి గురించి గొప్పగా చెప్పకనే చెబుతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.


# ప్రభాస్ ఇంకా చిన్నపిల్లాడే..



## ఈశ్వర్ బ్యూటీ కామెంట్స్ వైరల్


అందం, అభినయం కలబోసిన రూపం శ్రీదేవి విజయ్ కుమార్ . కోలీవుడ్ నటుడు విజయ్ కుమార్ కుమార్తెగా ఈశ్వర్ సినిమాతో తెలుగుతెరకు పరిచయమయ్యింది. మొదటి సినిమాలోనే ఆమె అందం, అభినయం చూసి..ఇండస్ట్రీకి మరో స్టార్ దొరికింది అని చెప్పుకొచ్చారు. మొదటి సినిమా ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయినా.. శ్రీదేవికి వరుస అవకాశలను అందించింది. అయితే అవేమి కూడా శ్రీదేవిని స్టార్ గా నిలబెట్టలేకపోయాయి. దీంతో శ్రీదేవి కెరీర్ ను వదిలేసి తండ్రి చూపించిన వ్యక్తిని వివాహమాడి గృహిణిగా సెటిల్ అయ్యింది.పెళ్లి తరువాత కూడా అడపాదడపా స్క్రీన్ పై కనిపిస్తూ వచ్చిన శ్రీదేవి బుల్లితెర షోస్ పై కనిపించి కనువిందు చేసింది. ఒక బిడ్డకు తల్లి అయినా కూడా అమ్మడితో ఈ మాత్రం అందం తగ్గలేదు. ఇక చాలా గ్యాప్ తరువాత శ్రీదేవి తెలుగులో సుందరకాండ సినిమాతో రీఎంట్రీ ఇస్తుంది. నారా రోహిత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. సుందరకాండ సినిమా ఆగస్టు 27 న రిలీజ్ కు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై హైప్ ను పెంచుతున్నారు.తాజాగా ఒక ఇంటర్వ్యూలో శ్రీదేవి మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో ప్రభాస్ గురించి చెప్పుకొచ్చింది. ' ఈశ్వర్ సినిమాతోనే ప్రభాస్ కు, నాకు స్నేహం మొదలయ్యింది. ఆ స్నేహం ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రభాస్ ఇప్పుడు పెద్ద స్టార్ అయ్యిపోయాడు. అయినా కూడా అతనిలో మార్పు లేదు. ఇంకా చిన్నపిల్లాడిలానే నవ్వుతూ మాట్లాడతాడు' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. మరి శ్రీదేవి రీఎంట్రీ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# 'కాంతార' నుంచి 'కులశేఖరుడి' పరిచయం




కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ – 1.(Kantara Chapter 1) బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఆత్మగౌరవాన్ని సోషల్ మీడియాలో వెతకొద్దు.. దొరకదు..



నటి ఐశ్వర్యారాయ్ సోషల్ మీడియా వినియోగం గురించి మాట్లాడారు. సోషల్ మీడియాపై ఆందోళనగా ఉందని చెబుతున్నారు. ప్రజలంతా గుర్తింపు కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సొసైటీలో సోషల్‌మీడియా యూసేజ్ బాగా పెరిగిందనీ, వాటి ద్వారా వచ్చే లైక్స్, కామెంట్స్ జీవితాలను నిర్ణయించలేవని అన్నారు. 'మనకంటూ ఓ విలువ ఉంటుంది. దానిని ఏదీ నిర్ణయించలేదు. సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, కామెంట్స్, షేర్‌లు ఇవి మనలోని ఆత్మవిశ్వాసాన్ని బయట ప్రపంచానికి చూపవు. నిజమైన అందం మనలోనే ఉంటుంది. నా దృష్టిలో సోషల్ మీడియాకు, దానితో వచ్చే ఒత్తిడికి మధ్య తేడా లేదు. తల్లిగా నాకు ఈ విషయంలో చాలా ఆందోళన కలుగుతుంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ దీనికి బానిసలవుతున్నారు. దాన్ని దాటి ముందుకెళ్లినప్పుడే అసలైన ప్రపంచం కనిపిస్తుంది. ఆత్మగౌరవం కోసం సామాజిక మాధ్యమాల్లో వెతకొద్దు.. అది కచ్చితంగా అక్కడ దొరకదు' అని అన్నారు.ఐశ్వర్యా కామెంట్స్‌పై ప్రశంసలు వస్తున్నాయి. ప్రస్తుతం యువతకు కావాల్సిన మెసేజ్ ఇదేనని అభిప్రాయపడుతున్నారు. గతేడాది 'పొన్నియిన్ సెల్వన్ 2'లో మెరిశారు. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో విక్రమ్, ఐశ్వర్యరాయ్, జయం రవి, కార్తి, త్రిష కీలక పాత్రల్లో నటించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**